# కామారెడ్డిలో కెసిఆర్‌ను ఓడించి తీరతా!

**ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా !**

**దొరల బలమా ప్రజా బలమా చూసుకుందాం రాండి!!!**

**సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ లో చేసే అరాచకాలు చాలవు అన్నట్టు కామారెడ్డి పై కన్నేసిన కల్వకుంట్ల కుటుంబం**

**నిన్నటి BRS సభా వేదికపై ఒక్క తెలంగాణ ఉద్యమకారుడు కూడా ఉండక పోవడం విచారకరం**

**బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే): బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి కేటి రామారావు కామారెడ్డి బహిరంగ సభకు వచ్చారు. వారి గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత కామారెడ్డి నియోజక వర్గ ప్రజలకు ఉంది.

తెలంగాణ ఏర్పడితే భవిష్యత్తు ఉంటుంది అని 2001 లో తెరాస పార్టీ పెట్టినప్పుడు చాలా మంది రాజకీయ నాయకులు, ఉద్యమకారులు కెసిఆర్ కి మద్దతు ఇవ్వడం జరిగిందనీ అన్నారు. 2001 లో కెటిఆర్ అమెరికాలో ఉన్నారు. 2008 లో సిరిసిల్ల నుండి మహేందర్ రెడ్డిని పక్కన పెట్టి కెటిఆర్ పోటీ చేశారు 250 ఓట్ల బోటా బోటి మెజారిటీతో గెలిచారు. 2014 లో తెలంగాణ ఆవిర్భావం తరువాత కెటిఆర్ మంత్రిగా కొనసాగారు.

కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు మండలానికి ఒక డిగ్రీ కళాశాల, మిని స్టేడియం, ఉమెన్స్ డిగ్రీ కళాశాల ఇలా చాలా మాట ఇచ్చారు కానీ ఒక్కటి కూడా నెరవేరలేదు. నేరెళ్ళ గ్రామంలో ఇసుక లారీలు గుద్ది గ్రామస్థులు చనిపోతే అడ్డుకున్న యువకులను పోలీసులు చిత్రహింసకు గురిచేశారు. ఆ నేరెళ్ల బాధితులు ఇప్పటికీ జీవచ్ఛవం లా పడివున్నరు.సిరిసిల్ల కలక్టరేట్ లో మొన్న వర్షా కాలంలో కలెక్టర్ ని ఎలా తీసుకు వచ్చరో అందరికీ తెలుసు. కెటిఆర్ సిరిసిల్ల లో లాండ్ మాఫియా ను నరసింగారావు, తోట ఆగయ్య, చిక్కాల రామారావు. చిక్కాల రామారావు సేస్ లో 60 కోట్ల కుంభకోణం చేశారనీ ఆరోపణ లు ఉన్నా కూడా రెండో సారి చైర్మెన్ చేశారు. జిందం చక్రపాణి ఈ నలుగురు సిరిసిల్ల నియోజక వర్గంలో లాండ్ మాఫియా చూస్తారు.కోట్ల రూపాయల ఇసుక మాఫియా ను బొన్ని రామ్మోహన్, అవిందర్ రావు ( సంతోష్ రావు ఎంపీ వాళ్ల తండ్రి) గోపాలరావు( కెటిఆర్ బంధువు) శరత్ రావు( యంపిపి ముస్తాబాద్) ఈ నలుగురు ఇసుక మాఫియా.

నేత మాఫియా (సిరిసిల్ల నేత) మంచే శ్రీను (మున్సిపల్ వైస్ చైర్మెన్) గోవింద్ రవి, శంకర్, చక్రపాణి ఈ నలుగురు బతుకమ్మ చీరల 200 కోట్ల రూపాయల చొప్పున గత 7 14 కోట్ల మాఫియా చేశారు.

మనేరు నర్మాల నుండి అప్పర్ మానేరు వరకు చేయాల్సిన 9వ ప్యాకేజ్ 9 సంవత్సరాల నుండి ఇప్పటికీ చేయలేరు. కానీ 10, 11,12 ప్యాకేజీల తో అప్పర్ మానెరు నింపుతున్నారు. టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు చేసి నేత కార్మికులకు ఏర్పాటు చేశారు. కానీ అవి నేత కార్మికులకు ఏమి ఉపయోగం లేదు. ఆ గోదాములు పాడి గోదాం లుగా మారాయి. కెటిఆర్ నమ్ముకొని సిరిసిల్ల నేత కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా నియోజకవర్గంలో అత్యధిక జనాభా ఉన్న నేత కార్నికులకు గానీ, ముదిరాజ్ లకు గానీ, మున్నురుకాపు లకు గానీ ఒక్క పదవి ఇవ్వలేదు.

సిరిసిల్ల లో ప్రజాస్వామ్యము లేదు ఒక్క తోట ఆగాయ్యి తప్ప అందరూ రావు లే ఉన్నారు. ఒకరిని అణచివేసి వీళ్ళ కుటుంబం పైకి లేస్తది. కొనపూర్ బిబిపేట మండలం జర మంత్రి గారు గుర్తుంచుకోవాలి

గంప గోవర్ధన్ 2%ూ% సంవత్సరాల నుండి ఏమి అభివృద్ధి చేయలేదా.. మరి ఇవ్వాళ కేసీఆర్ వచ్చి అభివృద్ధి చేస్తా అంటే అర్థం అదే కదా కేసీఆర్ నిజంగా భూమి పుత్రుడు. అవును నిజమే ఆయన ఏ భూమి కనపడ్డ కబ్జా చేసి అమ్ముతున్నారు కావున నిజమే భూమి పుత్రుడు. కేసీఆర్ పోటీ చేయటానికి నిజంగానే బలమైన కారణం ఉంది. ఇప్పటికే సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట లో అందరిని బానిసలుగా చేశారు. ఇప్పుడు కామారెడ్డిలో బానిసలుగా చేయటానికి వస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కామారెడ్డి నుండి పాల్గొన్న వారి నామ రూపాలు లేకుండా చేశారు. ఉజ్వల తెలంగాణ కాదు అప్పుల తెలంగాణ, నిరుద్యోగ తెలంగాణ

ఉద్యోగులకు సమయానికి జీతాలు రావు, కొత్త పెన్షన్ లు ఉండవు, రేషన్ కార్డులు రావు. నా పేరు ఉచ్చరించడానికి కూడా రాలే. కావున మికు నేను యావత్ జీవితం గుర్తు ఉండేలా చేస్తా గుర్తుంచుకోండి.తప్పుడు రాతలు రాయక పోతే నమస్తే తెలంగాణ అధికారులు కామారెడ్డి మా ఇంటికి ఎందుకు వచ్చారు. మి మోయినొద్దిన్ ను ఎందుకు తీసేసారు. పోతరాజు లు మీరే మి కుటుంబ సభ్యులే. తెలంగాణ ప్రజలు ఉద్యమ కారులు గొర్రె పోటేల్లు, కేసీఆర్ పోచమ్మ కామారెడ్డి లో కేసీఆర్ పోటీ చేయటం అదృష్టం అన్నారు. మా అదృష్టం గురించి మీరు ఎలా డిసైడ్ అవుతారు.

తమ్ముడు ఒక్కో ఓటు పోగేయల్సిన అవసరం ఏముంది. గజ్వేల్ ప్రజలు మా దరిద్రం పోయింది అనుకుంటున్నారు.

గెలుపు ఖాయం అయ్యాక బూత్ కో సీనియర్ నాయకుడు ఎందుకు నావ గృహాలు కాస్త అష్ట దశ (18) గ్రహాలు అవుతున్నారు.

BRS ది ఢిల్లీ లిక్కర్ బ్యాకప్ నెయ్యి డబ్బాలు.

ఉద్యమ కారుల, మేధావుల, అమరుల కుటుంబ సభ్యుల కన్నిలకు మీరు %ూ% టీమ్ %ఖఎతీ% వస్తె ఈ దొర ల దగ్గర మొకరిల్లే పరిస్థితి వస్తుంది. కామారెడ్డి లో నేను వైరు తీగలు పట్టుకోవడానికి నేను సిద్ధం. మంత్రి రావాలి కరెంట్ గురించి తేల్చుకుందాం. తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ఒక్కరూ నిన్న జరిగిన సభ లో వేదిక మీద ఎందుకు లేరు.అధికార పార్టీ నాయకులు మాట్లాడుకొక పోతే పునాధుల్లో సమదులుగా మారతారు అని హింట్ ఇచ్చారు. నిజంగానే కామారెడ్డి లో %ఎఎతీ% గెలుపు ఖరారు అనుకుంటే తప్పనిసరిగా పోటీ చేయాలి. కెసిఆర్ వొడించకపోతే నేను మళ్ళీ పోటీ చేయను. దొర బలమా ప్రజా బలమా చూసుకుందాం రండి తేల్చుకుందాం. కేసీఆర్ గజ్వేల్ వదిలేసి కామారెడ్డి లో పోటీ చేయాలి. పాడి రైతులకు లీటరు కి 4 రూపాయల చొప్పున ఇవ్వ వలసిన డబ్బులు ఇవ్వండి పాడి ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రైతులకు ఇవ్వ వలసిన ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వాలి

**రైతులకు ఉచిత యూరియా ఇవ్వాలి**

కుల సంఘాలు బలంగా ఉంటే ప్రజలు ఆత్మాభిమానం తో ఉంటారు అని వారికి పని చేస్తున్నాను. కానీ ఒక్కరినీ ఓటు అడగలేదు. నేను ఖర్చు పెట్టే ప్రతి రూపాయి న్యాయ బద్ధమైనది.. నా ఆస్తులు అమ్ముకొని పెడుతున్న కానీ ఇవరిని ఇబ్బంది పెట్టడం లేదు. గత 30 సంవత్సరాల నుండి ప్రజలను పట్టించుకోని వారు కానీ 280 కొట్లు ప్రజా సొమ్ము ఇస్తున్నారు. నేను చేయించిన పనికి కూడా అధికార పార్టీ వాళ్ళు శిలా ఫలకాలు పెట్టారు. కానీ సరే ఆ డబ్బులు కుల సంఘాల వారికి ఇవ్వండి.

## బిఆర్ఎస్ పార్టీని వీడనున్న డాక్టర్ ఏవి వెంకట స్వామి

**పార్టీలో సముచిత న్యాయం లేనందున...**

**దళిత రత్న, దేశ నాయకుల అవార్డు గ్రహీత న్యాయవాదులు విద్యావేత్త ఏవి స్వామి దారి ఏటు**



మెదక్ అక్టోబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) : ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లోని తూప్రాన్ పట్టణానికి చెందిన డాక్టర్ AV. స్వామి బిఆర్ఎస్ పార్టీని వీడనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ సంక్షేమ పథకాలను తన చలన చిత్ర మూవీ ద్వారా ప్రజలకు వివరించిన కీలక వ్యక్తి మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా డైరెక్టర్, మ్యాన్ ఆఫ్ ది అవార్డు గ్రహీత, దలిత రత్న అవార్డు, అంబేద్కర్ అవార్డు అందుకున్న సీనియర్ హైకోర్టు న్యాయవాదులు బీఆర్ఎస్ పార్టీ లో కీలక నేతగా పని చేసిన వ్యక్తి తనకు పార్టీలో సముచిత న్యాయం, గౌరవం లేనందున బిఆర్ఎస్ పార్టీ వీడనున్నారని తెలిసింది.. తూప్రామ్ సాయిబాబా దేవాలయ చైర్మన్ గా,, నాచారం టెంపుల్ డైరెక్టర్ గా,, సీనియర్ కార్యకర్తగా టిఆర్ఎస్ లో పనిచేస, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేసి జాతీయ నాయకత్వంతో సంబంధాలు కలిగిన డాక్టర్ ఏవి స్వామి మంత్రి హరీష్ రావు సమక్షంలో గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీలో చేరి మున్సిపల్ ఎన్నికల్లో తనదైన శైలిలో ఎన్నికల్లో విజయాలు సాధించి, కౌన్సిలర్లు ఎన్నికలకు కారణమయ్యారు, బిఆర్ఎస్ పార్టీకి ఎన్నో సేవలు చేశారు కానీ పార్టీ అతని సేవలను గుర్తించక పార్టీలో సముచిత న్యాయం కల్పించకపోవడంతో పార్టీని వీడనున్నట్లు సమాచారం... కార్యకర్తల అభిప్రాయల మేరకు వేరే ఏ పార్టీలో చేరే అవకాశం ఉందో త్వరలో తెలియజేయనున్నారు..

ముఖ్యమంత్రి ఇలాఖాలోని తూప్రాన్ లో ఎన్నికల వేళ బీఆర్ ఎస్ పార్టీలో అసమ్మతి రాగం వినిపిస్తోంది. తూప్రాన్ కు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది ఎంద్రెల్లి వెంకటస్వామి పార్టీని వీడే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కోసం ఉద్యమంలో పనిచేసి, కేసీఆర్ పాలనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో చేరితే తనకు పార్టీలో ఎలాంటి గుర్తింపు లేదని తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.సొంత డబ్బులు ఖర్చు పెట్టీ బంగారు తెలంగాణ సినిమా తీసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తే కూడా తనను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదనతో ఉన్నారు.తాను కేసీఆర్ పాలనను, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరానని, పార్టీ కోసం తన సొంత డబ్బులు పెట్టుకొని పనిచేశానని తాను చేస్తున్న సేవలను పార్టీ అధినాయకులు గుర్తించడం లేదని మనస్తాపంతో ఉన్నట్లు, విలువలేని చోట ఉండడం అనవసరం అని భావించి పార్టీని వీడాలని వెంకటస్వామి నిర్ణయించుకున్నట్లు అతని సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు అనేక కీలక పదవులను చేపట్టారు. సోషల్ వర్కర్ గా, ఆద్యాత్మిక సామాజిక విశ్లేషకులు విద్యావేత్తగా మంచి న్యాయవాదిగా స్వామికి మంచి గుర్తింపు ఉంది.అయితే పార్టీ పెద్దలు తన సేవలను గుర్తించడం లేదని గత కొద్ది రోజుల నుంచి ఆయన అసంతృప్తితో ఉన్నారు. ఇదే బాటలో మరికొందరు నాయకులు కూడా ఉన్నారని తెలిసింది. అడ్వకేట్ వెంకట్ స్వామికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు యూత్ ఫాలోయింగ్, నాయకులు అనుచరులు అభిమానులు ఉన్నారు. ఆయన ఏ పార్టీ లోకి వెళ్తే ఆ పార్టీ లో వెళ్ళే ఆలోచనళో ఉన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయం

**ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తాను ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని, జరగనున్న ఎన్నికల్లో మూడోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఆలేరు నియోజకవర్గంలోని, ఆయా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పెద్ద కందుకూరు నుండి యాదగిరిగుట్ట (రెన్యువల్) బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన,

కురుమ సంఘం భవనం శంకుస్థాపన,నాయి బ్రాహ్మణ, మున్నూరు కాపు,వడ్డెర సంఘం, కుమ్మరి సంఘం,రజక సంఘం, యాదవ సంఘం భవనాలకు శంకుస్థాపన ఎస్సీ కమిటీ హాల్ శంకుస్థాపన చేశారు. ఆలేరు పట్టణంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఫార్మర్ ఆగ్రో మార్ట్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీనివాసపురం గ్రామంలో గ్రామపంచాయతీ భవనం మల్టీపర్పస్ బిల్డింగ్ కి శంకుస్థాపన, మందనపల్లి గ్రామంలో బీరప్ప గుడి ప్రారంభోత్సవం,టంగుటూరు గ్రామంలో పద్మశాలి భవనం సిసి రోడ్లకు శంకుస్థాపన గ్రామపంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. శారాజిపేట గ్రామంలో పిఏసిఎస్ గోదాం శంకుస్థాపన,తూర్పుగూడెం గ్రామంలో గౌడ సంఘం భవనం ప్రారంభోత్సవం, పీర్లకోటం కి శంకుస్థాపన చేశారు. యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం సాయి శివ ఫంక్షన్ హాల్ నందు యాదగిరిగుట్ట అన్ని గ్రామాల మరియు పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేస్తారు.



## ఆత్మగౌరవ సభకు బయలుదేరిన మండల ముదిరాజ్ నాయకులు

జనగామ జిల్లా,రఘునాథపల్లి, అక్టోబర్ 08, (వాయిస్ టుడే): సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో తలపెట్టిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ఆధ్వర్యంలో మండల ముదిరాజ్ నాయకులు సికింద్రాబాద్ కు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు... తెలంగాణ రాష్టంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్థులకు రాజకీయాల్లో సమాన వాటా కల్పించాలని అయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మార బోయిన కనకయ్య, సుధీర్, శ్రీనివాస్, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీల మైత్రి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే.

అశ్వాపురం, అక్టోబర్ 8: ( వాయిస్ టుడే). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని కాల్వ బజార్ , ఆమెర్ధ కాలనీలలోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం జరిగిన స్త్రీల మైత్రి పండగ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమెర్ధ కాలనీలోని సిఎస్ఐ చర్చ్ చుట్టూ సుమారు 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, రావుల రాధా, కాల్వ సంసోన్, మేకల భాస్కర్, జూపల్లి కిరణ్, మద్దెల అన్నపూర్ణ, కనకపల్లి డేవిడ్ రాజు, మోదుగు వంశీ, రాయపూడి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్దిలోనే కేరాఫ్ కరీంనగర్..

**-మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ అక్టోబర్ 08(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన దశాబ్ది కాలంలోనే అభివృద్ధికి కేరాఫ్ కరీంనగర్ జిల్లా మారిందని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. 'మన కోసం మన కరీంనగర్ కోసం' అన్న నినాదంతో కరీంనగర్ జిల్లా ప్రజలకు ఆరోగ్యం, ఫిట్నెస్పై అవగాహన కల్పించడానికి కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన మారథాన్ కేబుల్ బ్రిడ్జీ వద్ద మంత్రి జెండా ఊపి మారథాన్ని ప్రారంభించి, జిల్లా కలెక్టర్, కమిషనర్ లతో కలసి బ్రిడ్జు నడిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..జిల్లాకే తలమానికంగా నిర్మిస్తున్న రివర్ ఫ్రంట్ పనులు ఒకసారి పూర్తయ్యాయి అంటే ఆధ్యాత్మికంగా, అభివృద్ధి, ఆహ్లాదానికి కేరాఫ్గా కరీంనగర్ జిల్లా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన దశాబ్ది కాలంలోనే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేపట్టిన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, చూద్దామన్నా కనబడని గుంతలు, కళ్లు జిగేలుమనే విద్యుత్ దీపాలతో పాటు మానేరుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణాలతో హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన జిల్లాగా కరీంనగర్ రూపాంతరం చెందిందని తెలిపారు. మరో సంవత్సరంలో రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేసుకొని ప్రపంచ స్థాయిలో కలలో కూడా ఊహించని విధంగా అద్భుత పర్యాటక ప్రాంతంగా కరీంనగర్ జిల్లా నిలువనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ..కరీంనగర్లో మొట్ట మొదటి సారిగా మారథాన్ నిర్వహించడం గొప్ప విషయమని ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం, ఫిట్నెస్ పై మరింత ఆసక్తి పెంపొందించాలని అన్నారు. కరీంనగర్ రన్నర్స్, సైక్లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ..తొలిసారి కరీంనగర్లో మారథాన్ ఏర్పాటు చేయడం ద్వారా కరీంనగర్ ప్రజలకు ఆరోగ్యం, ఫిట్ నెస్ లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 10 కి.మీ, 21కి.మీ కేటగిరిలలో మహిళలకి, పురుషులకి విడివిడిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వజ్ర హాస్పిటల్స్ డాక్టర్ సుమన్ దంపతులు, ఐవీవై, సిద్ధార్థ స్కూల్ చైర్మెన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బారాయుడు, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగరం అభివృద్ధి, ప్రజల సంక్షేమం మా బాధ్యత: మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ అక్టోబర్ 08(వాయిస్ టుడే)కరీంనగర్ నగరం అభివృద్ధి, ప్రజల సంక్షేమం మా బాధ్యత అని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా ఆదివారం నగరంలో మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ సుడిగాలి పర్యటన చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నగరపాలక సంస్థ 133.84 కోట్ల సీఎం హామీ నిధులతో పాటు ఇతర నిధులకు చెందిన పలు అభివృద్ధి పనులు, భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. నగరంలోని 45వ డివిజన్ శనివారం అంగడి సమీపంలో కార్పోరేటర్ పిట్టల వినోద శ్రీనివాస్తో కలిసి రూ.1కోటి 20 లక్షల నిధులతో నేతబజార్ ఆవరణలో పలు అభివృద్ధి పనులకు, 15వ డివిజన్ మార్కండేయ నగర్లో కార్పోరేటర్ నాగ సముద్రం జయలక్ష్మీతో కలిసి రూ.10లక్షల నిధులతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు. ప్రారంభించారు. 16వ డివిజన్ పద్మనగర్ మానేరు డ్యాం సమీపంలో కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్తో కలిసి ఒక ఎకర స్థలంలో 50 లక్షల నిధులతో పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి, 44వ డివిజన్ శర్మానగర్లో కార్పోరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ తో కలిసి సీఎం హామీకి చెందిన రూ.1 కోటి నిధులతో, 47వ డివిజన్ గాయత్రి నగర్లో స్థానిక కార్పోరేటర్ షర్ఫొద్దిన్ తో కలిసి, 54వ డివిజన్ కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో కార్పోరేటర్ ఇఫ్రాతహరీన్ అధీనాతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.